క్లుప్తంగా

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని బుధవారం ఏపీ మాజీ గవర్నర్ నరసింహన్, కెనడా మంత్రి దీపక్ ఆనంద్, రేమండ్స్ అధినేత గౌతమ్ సింఘానియా దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

వైఎస్సార్ కాపునేస్తం షెడ్యూల్ విడుదల

తిరుపతి అర్బన్: వైఎస్సార్ కాపునేస్తం షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సంబంధిత ధృవపత్రాలను వలంటీర్లకు అందజేయాలని బీసీ,కాపు కార్పొరేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యనిర్వాహక సంచాలకులు ఎస్కే రబ్బాని బాషా బుధవారం వెల్లడించారు. 45–60ఏళ్ల కాపు, తెలగ, ఒంటరి కులాలకు చెందిన వారు 22వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బావిలో పడిపోయిన ఆవు


ఆవును బయటకు తీస్తున్న అధికారులు

పాకాల: మండలంలోని పంటపల్లిలో బుధవారం ఆవు బావిలో పడిపోయింది. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని తాళ్ల సహాయంతో ఆవును బయటకు తీశారు. తొట్టిలోని నీటిని తాగడానికి వెళ్లిన ఆవు కాలుజారి బావిలో పడి ఉంటుందని అధికారులు తెలిపారు. అనంతరం ఆవును ముద్దలపల్లికి చెందిన జి.సుబ్రమణ్యంకు అప్పగించారు. ఎస్ఎఫ్ఓ గుణశేఖర్‌రెడ్డి, సిబ్బంది కె.విశ్వనాథం, ఎన్.ఆనందనాయుడు, పయణి, రామకృష్ణ, నాగార్జున పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని ప్రతి గడపకూ చేర్చిన ఘనత జగనన్నదే


సర్టిఫికెట్లు అందజేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: ప్రభుత్వ పరిపాలనను ప్రతి గడపకూ చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి కొనియాడారు. తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం, పేరూరు హరిపురం కాలనీ సచివాలయాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వేదాంతపురంలో జరిగిన కార్యక్రమంలో హర్షిత్‌రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. సచివాలయ కన్వీనర్ గంగిరెడ్డి, పేరూరు సర్పంచ్ దామినేటి కేశవులు, ఎంపీడీఓ వెంకటనారాయణ, ఈవోపీఆర్డీ గిరిధర్ పాల్గొన్నారు.

శ్రీవాణి ట్రస్టుపై నిజ నిర్ధారణ కమిటీ

తిరుపతి కల్చరల్: శ్రీవాణి ట్రస్టు విధివిధానం, నిధుల వినియోగంపై రాజకీయ విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటుచేసినట్టు అధ్యక్షుడు జె.భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. శ్రీవారి భక్తుల సేవే పరమావధిగా టీటీడీ పనిచేస్తోందన్నారు. కొంత కాలంగా శ్రీవాణి ట్రస్టుపై అపోహలతో రాజకీయ విమర్శలు తలెత్తున్నాయని పేర్కొన్నారు. శ్రీవాణి ట్రస్టు పారదర్శకంగా నడుస్తోందని టీటీడీ చైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి, ఈవో ఏవీ.ధర్మారెడ్డి స్పష్టం చేశారని తెలిపారు. శ్వేత పత్రాన్ని కూడా విడుదల చేశారని తెలిపారు. కొంతమంది అపోహలతో విమర్శలు చేయడం బాధాకరమని తెలిపారు. ఈ తరుణంలో శ్రీవాణి ట్రస్టుపై నిజ నిర్ధారణ కమిటీ పరిశీలించి సమగ్ర నివేదికను భక్తుల ముందు ఉంచాలని భావిస్తున్నట్లు తెలిపారు. అన్ని అంశాలపై పరిశీలనకు సమగ్ర అనుమతి ఇవ్వాలని టీటీడీ అధికారులను కోరారు.

మ్యుటేషన్ చేయాలి

తిరుపతి రూరల్: దామినేడు సర్వే నెంబర్ 38/3 సర్వే నెంబర్‌లో ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మ్యుటేషన్ చేయాలని దామినేడు ఇళ్ల స్థలాల పరిరక్షణ కమిటీ నాయకుడు వెంకటరత్నం డిమాండ్ చేశారు. ఆయన బుధవారం కమిటీ సభ్యులతో కలిసి తిరుపతి రూరల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 38/3లో ఉన్న భూమి 1936 నుంచి రెవెన్యూ రికార్డుల్లో పట్టాగా ఉన్నా కొందరు అధికారులు కాసులకు కక్కుర్తిపడి భూకబ్జారాయుళ్లకు ధారాదత్తం చేశారని ఆరోపించారు. స్పందించిన తహసీల్దార్ రికార్డులను పరిశీలించి అక్రమంగా ఇచ్చిన పట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు.

వేమన పద్యాలపై చిత్రలేఖన పోటీలు

తిరుపతి కల్చరల్: వేమన పద్యాలలోని భావాన్ని వ్యక్తీకరించేలా విద్యార్థులకు ఆన్‌లైన్‌లో చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి నాగార్జున, శ్రీకళా క్షేత్రం కార్యదర్శి సాగర్ తెలిపారు. వారు బుధవారం పోస్టర్లను ఆవిష్కరించారు. 6, 7, 8 తరగతు లు, 9, 10, ఇంటర్, డిగ్రీ ఆపై తరగతుల విద్యార్థులకు మూడు విభాగాలుగా పోటీలు ఉంటాయని తెలిపారు. చిత్రాలను ఆగస్టు 15వ తేదీలోపు మెయిల్ చేయాలని సూచించారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా జగనన్న పాలన

- ఇన్ని సంక్షేమ పథకాలు అందించడం జగనన్నకే సాధ్యం
- 40 ఏళ్ల కొర్లగుంట వాసుల కల సాకారం
- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి
- 7వ డివిజన్‌లో గడప గడపకూ మన ప్రభుత్వం


ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, టౌన్ బ్యాంకు చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి

తిరుపతి మంగళం: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. ఆయన బుధవారం మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, టౌన్ బ్యాంకు చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చిమట రమేష్‌తో కలిసి 7వ డివిజన్ కొర్లగుంటలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. వారు పొందిన లబ్ధిని తెలియజేశారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం మెచ్చేలా జగనన్న పాలన సాగిస్తున్నారన తెలిపారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి గడపకూ రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు లబ్ధి కలిగినట్టు వివరించారు. చిన్నపాటి ఇరుకు రోడ్డు ఇబ్బంది పడుతున్న కొర్లగుంట వాసుల 40 ఏళ్ల కల సాకారమైందని ఎమ్మెల్యే తెలిపారు. అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితి ఉండేదికాదని, రోడ్డు విస్తరణతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, పుల్లూరు అమరనాథ్‌రెడ్డి, తిరుపతి మునిరామిరెడ్డి, హనుమంత్‌నాయక్, మాజీ సర్పంచ్ ఆదం సుధాకర్‌రెడ్డి, టౌన్ బ్యాంకు డైరెక్టర్లు వేమూరి జ్యోతిప్రకాష్, చోటాబాయ్, దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, పాముల రమేష్‌రెడ్డి, కంకణాల రమేష్, జగదీష్‌యాదవ్, ఈశ్వర్‌యాదవ్, పురుషోత్తం, అముల్‌బాబు, సుబ్బరాయల్ పాల్గొన్నారు.

తిరుపతి నగర అభివృద్ధే ధ్యేయంగా నిర్ణయాలు


సీసీ రోడ్ల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూమన, మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్

తిరుపతి తుడా: ఆధ్యాత్మిక తిరుపతి నగరాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నామని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. ఆయన బుధవారం తాతానగర్, కొర్లగుంట, సుబ్బారెడ్డి నగర్ ప్రాంతాల్లో అభివృద్ధి చేసిన సీసీ, బీటీ రోడ్లను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తిరుపతి నగరం మరింత విస్తరించి అభివృద్ధి సాధించాలంటే రోడ్లు అవసరం ఎంతో ఉందన్నారు. ఇందులో భాగంగానే రూ.వందల కోట్లతో మాస్టర్ ప్లాన్ రోడ్లతోపాటు ఇంటర్నల్ రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. మేయర్ శిరీష మాట్లాడుతూ నగర ప్రజలకు వసతుల కల్పనకే ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కమిషనర్ హరిత మాట్లాడుతూ కౌన్సిల్ తీర్మానాలను 100 శాతం అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలోనే నగరంలోని 50 డివిజన్లలోనూ అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని వివరించారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేటర్ దొడ్డారెడ్డి ప్రవల్లికారెడ్డి, ఎస్ఈ మోహన్, ఎంఈ చంద్రశేఖర్, డీఈఈ దేవిక, నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, దొడ్డారెడ్డి శంకర్ రెడ్డి, దొడ్డారెడ్డి మునిశేఖర్ రెడ్డి, జల్లి తులసీ యాదవ్, ఇతమాకుల సురేష్ యాదవ్, చింతా భరణి యాదవ్, చింతా రమేష్ యాదవ్, రిటైర్డ్ ఏఎస్పీ దేవదానం, రిటైర్డ్ డీఎస్పీ నంజుండప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయత చాటి.. అనురాగం పంచి..

- గడప గడపలో చెవిరెడ్డి లక్ష్మికి హారతులు
- వైఎస్సార్ సీపీ కార్యకర్తకు రూ.10 వేల సాయం


గోపాలయ్యకు ఆర్థిక సాయం అందజేస్తున్న చెవిరెడ్డి లక్ష్మి, మాజీ ఎంపీపీ చిలమంద మునికృష్ణ

తిరుపతి మంగళం: 'అమ్మా.. అక్కా.. అన్నా బాగున్నారా.. పెన్షన్ వస్తోందా.. అమ్మఒడి.. విద్యాదీవెన.. వసతి దీవెన అందుతున్నాయా' అని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి పలకరించారు. ఆమె బుధవారం మాజీ ఎంపీపీ చిలమంద మునికృష్ణ, సర్పంచ్ గంగారపు వరలక్ష్మి, రాంబాబుతో కలిసి మంగళం పంచాయతీ బీటీఆర్ పురం, మంగళం క్వార్టర్స్, మోడల్ కాలనీ, ఆర్ఆర్ నగర్, అన్నమయ్యనగర్ ప్రాంతాల్లో గడప గడపకూ ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేపట్టారు. ప్రతి గడపకూ వెళ్లి చేసిన మేలును వివరించి చేయాల్సిన పనుల గురించి తెలుసుకున్నారు. తన భర్త చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన మేలును గుర్తుపెట్టుకుని తన బిడ్డ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తమ ఇళ్ల వద్దకు వచ్చిన చెవిరెడ్డి లక్ష్మికి మహిళలు హారతులు పట్టి స్వాగతంపలికారు. అనంతరం ఇటీవల ప్రమాదంలో గాయపడిన మంగళం పంచాయతీ బీటీఆర్ పురానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త గోపాలయ్యకు రూ.10 వేల సాయం చేశారు. కార్యక్రమంలో దామోదర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మాధవరెడ్డి, తిరుమలనగర్ పంచాయతీ అధ్యక్షుడు గుండ్రాజు శివశంకర్‌రాజు, ఉప సర్పంచ్ బైరెడ్డి రమేష్, మార్కెట్ యార్డు డైరెక్టర్ చిలమంద హరికృష్ణ, ఎంపీటీసీలు లక్ష్మయ్య, లక్ష్మి, రాంబాబు, గోపి పుష్పరాజ్, దయాకర్, గణేష్, మల్లెల నాగరాజు, సుధాయాదవ్, విజయమ్మ, దినేష్, రేవతి, లత, కన్నయ్య పాల్గొన్నారు.

కుష్ఠువ్యాధి నివారణ సర్వే పరిశీలన

చంద్రగిరి(తిరుపతి రూరల్): మండలంలో కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తగిన సలహాలు ఇవ్వాలని జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టీబీ నివారణ ఆఫీసర్ డాక్టర్ అరుణసులోచన దేవి తెలిపారు. ఆమె బుధవారం చంద్రగిరి మండలం కొటాల పీహెచ్‌సీలో ఇంటింటా కుష్ఠు నివారణ కార్యక్రమం సర్వేను తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ మండలంలో టీబీ, కుష్ఠు వ్యాధిగ్రస్తులు వందశాతం లేకుండా చేయడమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ప్రియాంక పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్సులు పంపిణీ

తిరుపతి అర్బన్: అలిపిరి డ్రైవింగ్ స్కూల్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 21వ బ్యాచ్‌కు చెందిన వారికి బుధవారం డ్రైవింగ్ స్కూల్ ప్రిన్సిపాల్, అలిపిరి డిపో మేనేజర్ ఎస్.హరిబాబు అందజేశారు. అలాగే 23వ బ్యాచ్‌లో శిక్షణ పొందేందుకు దరఖాస్తుల పంపిణీని ప్రారంభించారు. తిరుపతి ఎంవీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ హెవీ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న డ్రైవర్లకు దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ– డిమాండ్ ఉందని చెప్పారు. అలిపిరి డ్రైవింగ్ స్కూల్‌లో డ్రైవింగ్‌తోపాటు మెకానిజంలోనూ శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. డ్రైవింగ్ స్కూల్ ప్రిన్సిపాల్, డిపో మేనేజర్ ఎస్.హరిబాబు మాట్లాడుతూ ఒక్కో బ్యాచ్‌కి 16 మంది చొప్పున 21 బ్యాచ్‌ల్లో 336 మంది హెవీ డ్రైవింగ్ లైసెన్స్ పొందారని వెల్లడించారు. వారిలో 60 శాతం మందికి స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు లభించాయని చెప్పారు. 22వ బ్యాచ్‌కి శిక్షణ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 23వ బ్యాచ్‌లో శిక్షణ పొందడానికి దరఖాస్తులు ఇస్తున్నట్లు వెల్లడించారు.

ఆయుర్వేద వైద్యులకు నాన్ ప్రాక్టీస్ అలవెన్స్

- ప్రైవేట్ ప్రాక్టీస్‌ను రద్దు చేస్తూ టీటీడీ సంచలన నిర్ణయం


జేఈఓ సదా భార్గవిని సత్కరిస్తున్న డాక్టర్ రేణు దీక్షిత్, వైద్యుల బృందం

తిరుపతి తుడా: రోగులకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు టీటీడీ రాజీలేని నిర్ణయాలు అమలు చేస్తోంది. పారదర్శకమైన సేవలు అందించేందుకు, టీటీడీ ఆస్పత్రుల్లో పనిచేసే వైద్యులు ప్రైవేటు ప్రాక్టీస్ చేయరాదని తీర్మానం చేసింది. ఈ నిబంధన ఎస్వీ ఆయుర్వేద ఆస్పత్రిలో అమలు కాలేదు. ఇక్కడ పనిచేస్తున్న వైద్యులు పలు ప్రాంతాల్లో సొంతంగా ప్రైవేటు ఆయుర్వేద క్లినిక్‌లను నడుపుతున్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులను తమ క్లినిక్‌లకు రెఫర్ చేస్తున్నారని, ఇక్కడి నుంచి మందులు తీసుకెళుతున్నారన్న ఆరోపణలున్నాయి. వీటికి చెక్ పెడుతూ టీటీడీ బోర్డు ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. టీటీడీ పరిధిలోని అన్ని ఆస్పత్రుల్లో అమలవుతున్న నిబంధనలను ఆయుర్వేదిక్ కళాశాలకు కూడా వర్తింపజేసింది. దీంతో ఆయుర్వేద ఆస్పత్రి, కళాశాలలో పనిచేస్తున్న వైద్యుల ప్రైవేట్ ప్రాక్టీస్ రద్దయింది. అదే సమయంలో ఇక్కడి వైద్యులకు మెరుగైన వేతనాలతోపాటు నాన్‌ప్రాక్టీస్ అలవెన్స్ ఇచ్చేలా నిర్ణయం తీసుకుంది.

జేఈవోకు కృతజ్ఞతలు

ప్రైవేట్ ప్రాక్టీస్ రద్దు, నాన్ ప్రాక్టీస్ అలవెన్స్ అమలు చేయడంతో ఎస్వీ ఆయుర్వేద కళాశాల వైద్యులు, వైద్య విద్యార్థులు టీటీడీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రేణు దీక్షిత్ ఆధ్వర్యంలో టీటీడీ జేఈఓ సదా భార్గవికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు సునీల, రష్మీ, దుర్గ, విజయభాస్కర్ రెడ్డి, శ్రీనివాస కుమార్, పవన్, హర్ష, సోమేశ్వర్, రవి, ఇతర వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

పన్నుల హెచ్చుతగ్గులపై సమీక్ష

తిరుపతి తుడా: తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని గృహాలు, వాణిజ్య సముదాయాల ఆస్తి పన్నుల్లో నెలకొన్న వ్యత్యాసాన్ని సరిదిద్దాలని కమిషనర్ హరిత ఆదేశించారు. ఆమె బుధవారం రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ ఇల్లు కొలత, అంతస్తుల ఆధారంగా పన్నులు సక్రమంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేయాలని సూచించారు. కొందరికి ఎక్కువగాను, మరికొందరికి తక్కువగానూ పన్నులు వస్తున్నాయన్న ఫిర్యాదులు ఉన్నాయని, పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించి హెచ్చుతగ్గులను సరిదిద్దాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో రెసిడెన్షియల్ పన్నులు చెల్లిస్తూ వ్యాపార సంబంధిత పనులు చేస్తున్నారని తెలిపారు. అలాంటి వాటిని గుర్తించి పన్నులు వేయాలన్నారు. ఆస్తి పన్నుల సవరణల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. నగరంలో ఆక్రమణలతోపాటు అనధికార హోర్డింగులు, ఫ్లెక్సీలను తొలగించాలన్నారు. అదనపు కమిషనర్ సునీత, రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

డయాలసిస్ రోగులకు మందుల వితరణ

తిరుపతి తుడా: స్విమ్స్ విభాగంలో డయాలసిస్ చేసుకున్న రోగులకు శ్రీ వెంకటేశ్వర ఏపీ స్టేట్ కిడ్నీ పేషెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.20 వేల మందులను బుధవారం 11 మంది రోగులకు టీటీడీ జేఈవో, స్విమ్స్ డైరెక్టర్ సదా భార్గవి అందజేశారు. డయాలసిస్ పేషంట్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరామయ్య విజ్ఞప్తి మేరకు కొంతమంది ప్రముఖులు నెలకు సరిపడా మందులు ఇచ్చారు.

ఇంటింటికీ కొబ్బరి మొక్కల పంపిణీ



చంద్రగిరి(తిరుపతి రూరల్): ప్రతి ఇంట్లో పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రతి ఇంటికీ రెండు కొబ్బరి మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు అగరాల సర్పంచ్ భాస్కర్ రెడ్డి తెలిపారు. చంద్రగిరి మండలంలోని అగరాల, నరసింగాపురం పంచాయతీల్లో బుధవారం ఇంటింటికీ కొబ్బరి మొక్కలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నరసింగాపురం సర్పంచు చెంచురత్నం, ఎంపీటీసీ అశ్విని, వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు అగరాల దేవారెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఔరం గజేబు, ప్రవీణ్ కుమార్, మదన్మోహన్ రెడ్డి, చిరంజీవి రెడ్డి పాల్గొన్నారు.

అక్టోబర్‌లో ఎంబీయూ మోహన మంత్ర



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వీసీ నాగరాజరామారావు

చంద్రగిరి(తిరుపతి రూరల్): తిరుపతి సమీపంలోని మోహన్ బాబు యూనివర్సిటీలో అక్టోబర్‌లో జాతీయస్థాయి మోహన మంత్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వీసీ నాగరాజరామారావు తెలిపారు. ఆయన బుధవారం వర్సిటీలో మోహన మంత్ర లోగో, పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సాంకేతిక నైపుణ్యాలు వెలికి తీసేందుకు ప్రతి ఏటా మోహన మంత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా పలు వర్సిటీల నుంచి దాదాపు 3 వేల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. మోహన మంత్ర లోగో ఆవిష్కరణలో భాగంగా వెబ్ సైట్ లాంచ్, స్పాన్సర్ షిప్ బ్రోచర్, కల్చరల్ పోస్టర్, టెక్నికల్ పోస్టర్లు ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ సారథి, డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ రవిశేఖర్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సతీష్, ఎంబీయూ డీన్ అర్పిత బసఖ్, మోహన మంత్ర అడ్వైజర్ రవిచంద్ పాల్గొన్నారు.

తప్పుల్లేకుండా ఓటర్ల జాబితా

తిరుపతి ఎడ్యుకేషన్: తప్పులు లేకుండా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని తిరుపతి అసెంబ్లీ ఎన్నికల అధికారి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఆదేశించారు. ఆమె బుధవారం ఎస్వీయూ సెనేట్ హాల్లో బూత్ లెవెల్ అధికారులతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వెళ్లి కొత్త ఓటర్ల చేర్పులు, మరణించిన వారి ఓట్ల తొలగింపు చేపట్టాలన్నారు. డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, అర్బన్ తహసీల్దార్ వెంకటరమణ, డీటీ జీవన్ పాల్గొన్నారు.

తిరుపతి అభివృద్ధిలో భాగస్వాములుకండి


బ్రిటిష్ డిప్యూటీ హైకమిషన్ సభ్యులను సత్కరిస్తున్న హరిత, భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి తుడా: తిరుపతి నగరంలో చేపట్టిన ప్రతిష్టాత్మక అభివృద్ధి ప్రాజెక్టుల్లో యూకే పెట్టుబడుల భాగస్వామి కావాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి కోరారు. వారు బుధవారం యూకే ఏపీ, తెలంగాణ బ్రిటిష్ డిప్యూటీ హైకమిషన్ సభ్యులు గారెత్ విన్ ఓవెన్, పొలిటికల్ ఎకానమీ అడ్వైజరీ నళిని రఘురామన్, డిప్యూటీ హెడ్ ఆఫ్ మిషన్ వరుణ్ మాలితో సమావేశమయ్యారు. వారికి కమిషనర్ హరిత తిరుపతిలో చేపట్టిన ప్రాజెక్టులు, అభివృద్ధి పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలో యూకే పెట్టుబడులు పెడితే తగిన అనుమతులతోపాటు సహకారాలు అందిస్తామన్నారు. కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, నరసింహాచారి, లడ్డు భాస్కర్‌రెడ్డి, నరేంద్రనాథ్, ఇమామ్ సాహెబ్, బాలిశెట్టి కిశోర్, అదనపు కమిషనర్ సునీత, ఎస్ఈ మోహన్, ఎంఈలు పాల్గొన్నారు.